@netifocusnews @focustv http://epaper.netifocusnews.com
www.netifocusnews.com
TS-18-0006625

FOCUS TELUGU TV
అనునిత్యం - ప్రజాపక్షం

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

హైదరాబాద్
మంగళవారం
23-07-2024

వెల రూ.4/-
సంపుటి: 01 సంచిక: 02
పేజీలు: 04

Published From: Hyderabad

Editor: Mahankali Tharun

# చల్లని తల్లి

- పరిడ విల్లుతున్న పాలకుర్తి
- ఝాన్సీ రాణి తెగువ..
- సామాజిక స్పృహ..

# ఝాన్సీరెడ్డి

- సేవే పరమావధిగా అడుగులు.. రాజీలేని పోరు..
- మాట తప్పదు.. మడిమ తిప్పదు
- అనతి కాలంటోనే రాజకీయాల్లో తనదైన ముద్ర
- మెట్టినింట్లో.. పుట్టినింట్లో మెప్పుకోలు..
- పాలుకుర్తి ప్రజల పాలిట జేజమ్మ.. మన యశస్వి ని ఝాన్సమ్మ..





హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-జులై 22:

జీవితం చిన్నది. సేవ పెద్దది. మనం మహా అంటే నూరేండ్లు బతకవచ్చు. మనం సంపాదించే ఆస్తులు, ఐశ్వర్యాలు మన పిల్లలు, వారి పిల్లలు అనుభవించవచ్చు. కానీ... మనం చేసే సామాజిక సేవ కార్యక్రమాలు ఎందరికో ఉపయోగపడుతుంది. వేలాది మందికి వెలుగునిస్తాయి.వారి జీవితాలకు ఒక దిక్సూచిగా పదికాలల పాటు నిలుస్తాయి. అందుకే హనుమాండ్ల ఝాన్సీరెడ్డి.. సామాజిక సేవ అనే మార్గాన్ని ఎంచుకొని ఆ మార్గంలో పయనిస్తూ... పది మందికి మార్గనిర్ధేకులుగా నిలుస్తున్నారు.

మిగతా 2లో..















నేటి ఫోకస్ న్యూస్

మంగళవారం 23, జూలై 2024





# చల్లని తల్లి ఝాన్సీరెడ్డి





(మొదటి పేజీ తరువాయి..)

ఝాన్సీరెడ్డి ఈ పేరులోనే ఉంది సాహసం, తెగువ. అయితే ఆనాడు ఝాన్సీరాణి రుద్రమాదేవి రాజ్యం కోసం పోరాడితే. ఈ అనుమాండ్ల ఝాన్సీరెడ్డి సామాజిక సృహకల్గి, సాటి మనిషికి సాయం చేయాలనే దృఢ సంకల్పతో మొక్కవోని ధ్కైర్యంతో ముందుకు సాగుతున్నారు. మానవ సేయే మధవ సేవ అన్న సందంగా సేవనే పరమావదిగా ఎంచుకున్నారు. పుట్టింది ఖమ్మంజిల్లా.పెరిగింది ఉన్నత చదువులు చదివి అమెరికాలో రియల్ ఎస్టేట్ రంగంలో తనద్కెన ముద్రవేసుకున్నారు ఝాన్సీరెడ్డి. డాక్టర్ అనుమాండ్ల రాజేందర్‌రెడ్డిని వివాహామాడి భర్త ప్రోత్సహంతో మరింత ముందుకు సాగింది.అయితే ఉన్న ఊరు కన్న తల్లిని మరువొద్దనే లక్ష్యంతో, పుట్టిన గడ్డమీద మమకారంతో మాతృభూమి రుణం తీర్చుకునేందుకు తెలంగాణ రాష్ట్రం తొర్రూరుకు (అత్తగారి ఊరు చర్లపాలెం కు) తిరిగి వచ్చారు.వచ్చిందే తడవు.సామాజిక సేవకు శ్రీకారం చుట్టారు. ఇక్కడి ప్రజల స్థితిగతులను తెలుసుకొని ఏమి చేస్తే ఊరు, ఇక్కడి ప్రజలు బాగుపడతారని భర్తతో సమాలోచన చేసి, స్వంత నిధులతో మొట్టిన ఊరు చర్లపాలెం గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠలకు భవన నిర్మాణం,గ్రామ పంచాయతీ భవనం, గ్రంధాలయంను నిర్మించి ఇచ్చారు. పేదలకు రాష్ట్ర ప్రభుత్వం నిర్మించే డబుల్ బెడ్ రూంకు స్థలం ఇచ్చారు. తొర్రురులో ఉన్న ప్రభుత్వ హాస్పటల్‌కు పునర్ నిర్మాణం చేపట్టి, జనరల్ హాస్పిటల్‌ను కట్టించారు.ఇలా ఒక్క చర్లపాలెంలోనే కాకుండ పాలకుర్తి నియోజక వర్గంలో పలు గ్రామాలలో గ్రామ పంచాయతీలకు,ప్రభుత్వ పాఠశాలలకు భవనాలు నిర్మిరించి తన ఉదారతను చాటుకున్నారు హానుమాండ్ల ఝాన్సీరెడ్డి. చదువుకోవాలనే తపన ఉన్న పేద విద్యార్థులకు ఆర్థిక తోడ్పాటు అందించారు. పలు పాఠశాలలో ఉచితంగా పుస్తకాలు, ఇతర పాఠశాల సామాగ్రిని అందించారు.ఆమె చేస్తున్న సేవ కార్యక్రమాలను కాంగ్రెస్‌పార్టీ పెద్దలు గుర్తించారు. ఇలాంటి ప్రజా సేవకురాలు తమ పార్టీలోఉంటే నియోజక వర్గమే కాకుండ జిల్లా ఇతర ప్రాంతాలలు ఎంతో పుగతి సాధిస్తాయని భావించి ఝాన్సీరెడ్డిని కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. దీంతో సేవ చేసే మనసున్న ఝాన్సీరెడ్డికి మరింత ఉత్సహం పెరిగింది.ఊరు వాడ,కులం, మతం అనకుండ పార్టీలకు అతీతంగా సేవా కార్యక్రమాలు చేస్తు అనతికాలంలోనే పాలకుర్తినియోజక వర్గంలోతనద్కెన ముద్రవేసుకున్నారు. ఆమె చేసే ప్రజారంజక కార్యక్రమాలకు అప్పటి అధికార పార్టీయే అబ్బుర పడిరది. అసెంబ్లీ ఎన్నికల సమీపిస్తున్న వేళ సామాజిక సేవ కార్యక్రమాలకు మరింత వేగం పెంచారు ఝాన్సీరెడ్డి అయితే కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం నుండి టికెట్ ఇస్తామని ప్రకటించే నేపథ్యంలో ఊహించని విధంగా పౌరసత్వ సమస్య తెరమీదకు వచ్చింది.అయినా ఝాన్సీరెడ్డి అదరలే.. బెదరలే... వ్యూహాత్మకంగా అడుగులు వేశారు. టెక్నికల్ విషయాలు అడ్డురావడంతో తన కోడలు యశస్వినిరెడ్డిని భరీలో దించి ప్రత్యర్థి అభ్యర్థి సీనియర్ రాజకీయ నేతను ఖంగుతినిపించి, ఔరా ఝాన్సీరెడ్డి అని తనేందో నిరూపించుకుంది.

## చేరికల ప్రవాహం..

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి ఆరుగ్యారెంటీలను అమలు చేస్తున్నారు. ఝాన్సీరెడ్డి చేసే కార్యక్రమాలు, అభివృద్ధి పనులకు ఆకర్షితుల్కె, పాలకుర్తి నయోజక వర్గంలో చోట, మోటా నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇంకా చేరికలకు క్యూ కడుతున్నారు. ఇప్పటి వరకు దాదాపుగా ఇతర పార్టీల నుండి తొంబ్కె శాతం కార్యకర్తలు, నాయకులు చేరినట్లు తెలుస్తోంది.ఇలా వారంత వచ్చి చేరుటకు ప్రధాన కారణం ఝాన్సీరెడ్డిచేసే కార్యక్రమాలే.. పార్టీలో ఉన్నా.. లేకున్న ఝాన్సీరెడ్డి నియోజకవర్గానకి అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తాదనే నమ్మకం పాలకుర్తి నియోజకవర్గ ప్రజలలో బలంగా ఉంది.

దటీజ్ ఝాన్సీరెడ్డి



























# ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించాలి

- ప్రజలకు మెరుగైన సత్వర వైద్య సేవలు అందించాలి
- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

**తొర్రూర్, (నేటి ఫోకస్న్యూస్)-జూలై 22 :**

సోమవారం ప్రజావాణి కార్యక్రమం తొర్రూరు రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ఆర్డిఓ నరసింహారావు, సంబంధిత అధికారులతో కలిసి (గ్రీవెన్స్) నిర్వహించారు. తొర్రూరు డివిజన్ పరిధిలోని వివిధ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ప్రజల నుండి వినతులు స్వీకరిస్తూ సంబధిత శాఖల అధికారులకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. తొర్రూరు మండలం, అమ్మపురం గ్రామానికి చెందిన చింతకుంట్ల విజయ, తమ వ్యవసాయ భూమి సర్వే నెంబర్లు తప్పుగా పడ్డాయని వాటిని సరి చేయాల్సిందిగా దరఖాస్తు చేశారు. తొర్రూరు గ్రామం, మండలం కు చెందిన సర్వే బిక్షపతి, తమ యొక్క భూమి రికార్డులలో తక్కువగా నమోదు అయినందున సర్వే చేసి సరి చేయగలరని దరఖాస్తు చేశారు. వంతడుపుల గ్రామం, నరసింహుల పేట మండలం, కు చెందిన ఐనాల వెంకటనర్సు, తమభూమి ఎస్సారెస్పీ కాల్వ క్రింద పోయిందని ఇప్పటివరకు నష్టపరిహారం డబ్బులు రాలేదని ఇప్పించుటకు దరఖాస్తు చేసియున్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ మంగళ పెల్లి రామచంద్రయ్య, తొర్రూరు పట్టణ ప్రజల సౌకర్యార్థం డంపింగ్ యార్డ్ కోసం ఐదు ఎకరాల స్థలం కేటాయించుటకు కోరియూన్నారు. తొర్రూరు డివిజన్ పరిధిలో పూర్తయిన రెండు పడకల గదుల ను కేటాయించి, అసంపూర్తిగా ఉన్న ఇండ్లను వెంటనే పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని తొర్రూరు జడ్పిటిసి మంగళపెల్లి శ్రీనివాస్, దరఖాస్తు చేసి ఉన్నారు. అధికముగా భూ సమస్యల పరిష్కారం నిమిత్తం దరఖాస్తులు వచ్చాయని, మొత్తం కలిపి (50) దరఖాస్తులు ఈ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చాయని, అట్టి దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. అనంతరం శాఖల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించారు, తొర్రూర్ పురపాలక సంఘం పరిధిలో అంతర్గత పనులు, సానిటేషన్, బిల్డింగ్ పర్మిషన్, పన్నుల వసూలు, పెండింగ్ లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలనీ ప్రతివారం మున్సిపల్ పరిధిలో ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. డివిజన్ పరిధిలో వ్యవసాయ శాఖ అప్రమత్తంగా ఉంటూ నిత్యం ఫర్టిలైజర్స్ షాపులను తనిఖీ చేయాలని, రైతు రుణమాఫీ పథకం అమలులో అర్హులైన లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. అనంతరం తొర్రూరు ఏరియా హాస్పిటల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు, హాస్పిటల్ పరిధిలో విష జ్వరాలు, సీజనల్ వ్యాధుల గురించి ఆరా తీశారు, ఓపి పేషెంట్లకు అందిస్తున్న సేవల గురించి స్వయంగా వారిని అడిగి తెలుసుకున్నారు, హాస్పిటల్ లోని ల్యాబ్, ఆపరేషన్ థియేటర్, ఇన్ పేషెంట్స్ వార్డ్స్, ఫార్మసీ, లను స్వయంగా పరిశీలించారు. ఏరియా హాస్పిటల్ పరిధిలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్స్ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ నిత్యం అందుబాటులో ఉండాలని, విధులలో ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని తెలిపారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవా కేంద్రం తనిఖీ చేసి లబ్ధిదారులకు అందిస్తున్న సేవలు గురించి అక్కడికి వచ్చిన లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు, ప్రభుత్వం సూచించిన పథకాల వివరాల నమోదు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి నరసింహారావు, ఎంపీడీవో సిలార్ సాహెబ్, ఎడిఎ శోభన్ బాబు, అన్ని విభాగాల డివిజనల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల పనులు పూర్తయితే ధ్రువీకరణ పత్రం సమర్పించాలి

- ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**



అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు సజావుగా పూర్తి అయినట్లు ధ్రువీకరణ పత్రం సమర్పించాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అధికారులను ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం ఇంజనీరింగ్, జిల్లా విద్యా శాఖ అధికారులతో వెబ్ ఎక్స్ ద్వారా అమ్మ ఆదర్శ పాఠశాలల పనులపై సమీక్ష నిర్వహించారు. ఇప్పటి వరకు 219 పాఠశాలలకు మరమ్మతులు పూర్తి అయ్యాయని మిగిలిన 39 పాఠశాలలను వారం రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. పనులు పూర్తి అయిన పాఠశాలలకు మెజర్మెంట్ బుక్ (యం.బి) సమర్పించాలని యం.బి తో పాటు పనులు సజావుగా నాణ్యతతో పూర్తి అయినట్లు ధ్రువీకరణ పత్రం జత చేయాలన్నారు. మండల విద్యా అధికారి, పాటశాల ప్రధానోపాధ్యాయుడు, పాటశాల కమిటీ చైర్మన్ ధ్రువీకరణ పత్రం పై సంతకం చేయాల్సి ఉంటుందని తెలిపారు. అదేవిధంగా పని ప్రారంభం కాక ముందు ఫోటో, పని జరుగుతున్నప్పుడు ఫోటో, పూర్తి అయిన తర్వాత ఫోటో ఖచ్చితంగా జత చేయాలని అప్పుడే బిల్లులు పాస్ చేయడం జరుగుతుందని తెలియజేశారు. మిగిలి పోయిన 39 పాఠశాలల పనుల పురోభివృద్ధి పై ఒక్కొక్కటిగా సమీక్ష నిర్వహించారు. వారం రోజుల్లో అన్ని పాఠశాలల పనులు పూర్తి చేసి యం.బిలు పంపించాలని ఆదేశించారు. ఇంజనీరింగ్ అధికారులు, జిల్లా విద్యా శాఖ అధికారులు వెబ్ఎక్స్ ద్వారా పాల్గొన్నారు.



## కంకర పోశారు.. సీసీ మరిచారు..

### సమస్యపై కలెక్టర్కు ఫిర్యాదు చేసిన కాలనీవాసులు

**తొర్రూరు, (నేటి ఫోకస్ న్యూస్)-జూలై 22:**

వర్షాకాలంలో చిత్తడిగా మారే మట్టి రోడ్డు లకు బదులు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టి ఆయా కాలనీల్లో సౌకర్యం కల్పించాలనేది ప్రభుత్వ ఉద్దేశం. దానిలో భాగంగా మున్సిపాలిటీలోని బీరప్ప నగర్ లో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. కాలనీలోని నలంద స్కూలు వెనకవైపు కంకర పోసి వదిలేశారు. అదే కాలనీలో మిగతా చోట్ల సిసి రోడ్డు, డ్రైనేజీ కాలువల పనులు పూర్తి చేశారు. నలందా స్కూలు వెనకాల మాత్రం కంకర పోసి నెలల తరబడి పనులను నిలిపి వేశారు. ఈ సమస్యపై కాలనీవాసులు ఆందోళన చేపట్టినా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించడం లేదని వాపోతున్నారు. కంకర దారిలో వాహనదారులు, కాలనీవాసులు కిందపడి గాయాల పాలవుతున్నారు. అసంపూర్తిగా నిలిచిపోయింది. పనులు పూర్తిచేసే విషయంలో ప్రజాప్రతినిధులు, అధికారులు ఎవరూ చొరవ చూపడం లేదని కాలనీవాసులు వాపోతున్నారు. అన్ని ప్రాంతాలకు సిసి రోడ్లు పూర్తి చేస్తున్న మున్సిపాలిటీ అధికారులు ఈ కాలనీలో ఎందుకు నెలల తరబడి పనులు చేయకుండా వదిలేశారని, ఇదే కాలనీలో ఇతర ఇండ్ల ముందు సిసి రోడ్డు, డ్రైనేజీ పనులు పూర్తి చేసి నలందా స్కూలు వెనకాల ఎందుకు వదిలేస్తున్నారని కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు. డ్రైనేజీ కాలువ పనులు పూర్తయ్యాకే సీసీ రోడ్డు వేస్తామంటూ డొంకతిరుగుడు సమాధానాలు చెప్తున్నారని, ఇతర ఇండ్ల ముందు ఈ నిబంధనలు వర్తించవా అని కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు. కొంత కాలంగా ప్రజలు, వాహనదారులు ప్రయాణానికి అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని అసంపూర్తి సీసీ రోడ్డు నిర్మాణం పనులు పూర్తి చేయించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

**సమస్యపై ప్రజావాణిలో కలెక్టర్కు ఫిర్యాదు..**

పట్టణంలోని బీరప్ప నగర్ నలంద స్కూలు వెనకాల సిసి రోడ్డు పనులు పూర్తి చేయాలని కోరుతూ సోమవారం డివిజన్ కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కు కాలనీవాసులు వినతి పత్రం సమర్పించారు. కాలనీవాసుల సమస్యను క్షుణ్ణంగా విన్న కలెక్టర్ సిసి రోడ్డు పనులు పూర్తి చేయాలని అధికారులకు తెలిపారు. కంకర పోసి నెలల తరబడి వదిలేసారని, గతంలో మునిసిపల్ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించినా స్పందించలేదని కాలనీవాసులు కలెక్టర్ కు తెలిపారు. పనులు పూర్తి చేసే విషయంలో అధికారులు ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం వహిస్తున్నారని కాలనీవాసులు వాపోయారు. సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని కలెక్టర్ ను వేడుకున్నారు. కలెక్టర్ ను కలిసిన వారిలో కాలనీవాసులు సిహెచ్ హైమావతి, మల్లయ్య, వెంకట్ రెడ్డి, కె. సుధాకరా చారి మధుకర్ రెడ్డి, కోటా చారి, శోభన్ గౌడ్ తదితరులు ఉన్నారు.88

## కాంగ్రెస్లో బస్సు రాజకీయం

- పంతం నెగ్గించుకున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి
- మెడికల్ కళాశాల విద్యార్థులకు బస్సు ప్రారంభించకుండానే వెనుదిరిగిన చిన్నారెడ్డి
- అడకత్తెరలో పోకవద్దల నలిగిన ఆర్టీసీ అధికారులు





**వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్)- జి.శ్రీనివాస యాదవ్ జగత్పల్లి:**

మెడికల్ కళాశాల విద్యార్థులతో పాటు మరికొందరి సౌలభ్యం కోసం నిర్దేశించిన రూట్ లో ఆర్టీసీ బస్సును ప్రారంభించాలని ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి సంకల్పించారు. అందుకు అనుగుణంగా ఆర్టీసీ డిపో మేనేజర్ వేణుగోపాల్ తో చర్చించి సోమవారం మెడికల్ కళాశాల ప్రాంగణంలో బస్సును ప్రారంభించేందుకు తన మందీ మార్బలంతో ఉదయాన్నే కళాశాల ప్రాంగణానికి చిన్నారెడ్డి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో తన ప్రమేయం లేకుండా బస్సును ప్రారంభిస్తే శాసనసభలో చర్చించాల్సి వస్తుందని ఎమ్మెల్యే మెగా రెడ్డి డిపో మేనేజర్ వేణుగోపాల్ కు ఫోన్ చేసి హెచ్చరించినట్లు తెలిసింది. గతంలో ఎలా బస్సు నడిపారో అలాగే నడపండి కానీ ప్రజాప్రతినిధుల అవసరం ఏమొచ్చిందని ఎమ్మెల్యే మెగా రెడ్డి డిపో మేనేజర్ వేణుగోపాల్ కు సూచించారు. కాగా చిన్నారెడ్డి బస్సు ప్రారంభానికి ముందే వెళ్లి ఎమ్మెల్యే రాక కోసం సుమారు గంటన్నర నుంచి రెండు గంటల దాకా వేచి చూసి ఎమ్మెల్యే రాకపోవడంతో ఆర్టీసీ అధికారులపై ఒత్తిడి తేలేక వెనుదిరిగి వెళ్లినట్లు తెలిసింది. దీంతో డిపో మేనేజర్ తో పాటు ఆర్టీసీ సిబ్బంది ఇరువురు నాయకుల నడుమ ఏ నిర్ణయం తీసుకోవాలో తెలియక అడకత్తెరలో పోకవద్దలా నలిగిపోయి బస్సు ప్రారంభాన్ని వాయిదా వేశారు. ఏది ఏమైనప్పటికీ వనపర్తి కాంగ్రెస్ లో అగ్ర నాయకుల మధ్య ఉప్పు నిప్పులా ఉండడం వల్ల నాయకులు, కార్యకర్తలు తీవ్రంగా నలిగిపోతున్నారు. ఎవరి పక్షాన ఉండాలో తేల్చుకోలేక సతమతమవుతున్నారు. ఒక దశలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకపోయినా బాగుండేదని కొందరు లోలోపల మదన పడుతున్నారు. వనపర్తి లో చోటు చేసుకుంటున్న పరిణామాలన్నీ రాష్ట్ర ప్రభుత్వానికి అణువణువునా తెలుస్తున్నప్పటికీ ఎందుకు పట్టించుకోవడం లేదని పలువురు చర్చించుకుంటున్నారు. కాంగ్రెస్ అధిష్టానం వెంటనే రంగంలోకి దిగి చిన్నారెడ్డి, మెగా రెడ్డిల మధ్య ఐక్యత కుదిరిస్తే పార్టీ బలపడుతుందనీ, లేదంటే అలాగే వదిలిపెడితే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తీవ్రంగా నష్టపోయే అవకాశం లేకపోలేదని పలువురు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

## వర్షాకాలంలో విద్యుత్ సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

- విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:**

ప్రస్తుత వర్షాకాల సీజన్ లో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా నిరంతరం విద్యుత్ సరఫరా జరిగేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ఎలక్ట్రిసిటీ డిఈఈ కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో విద్యుత్ ఉప కేంద్రాలు, ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్ లైన్ల ఏర్పాటుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు విద్యుత్ సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మహేష్ మాజీ జెడ్పిటిసి వెంకటయ్య యాదవ్ మాజీ ఎంపీపీ శంకర్ నాయక్ నాయకులు సత్యశీల రెడ్డి లక్కాకుల సతీష్ కొత్తకోట ఏడి శివశంకర్ రెడ్డి వనపర్తి ఏడి వేణు వనపర్తి ఏఈ రాజయ్య గౌడ్, శ్రీనివాసులు ఖిల్లా గణపురం ఏఈ కొండయ్య పెద్దమందడి ఏఈ శ్రీకాంత్ గోపాల్పేట ఏఈ హర్షవర్ధన్ రెడ్డి అభిలాష్ శ్రీరంగాపురం ఏఈ సుఖేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలి

- వైద్యం, సానిటేషన్, విద్య, ప్రజాపాలనపై అధికారులు నిబద్ధతతో పనిచేయాలి
- కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

**మహబూబాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-జూలై 22:**

వర్షాకాలం నేపథ్యంలో జిల్లా స్థాయి నుండి గ్రామస్థాయి వరకు యాక్షన్ ప్లాన్ ప్రకారం అధికారులు అప్రమత్తంగా పనిచేయాలనిజిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సోమవారం సంబంధిత అధికారులను ఆదేశించారు. గత వారం రోజుల నుండి మహబూబాబాద్ జిల్లా యంత్రాంగం కలెక్టర్ నుండి గ్రామస్థాయిలో పంచాయతీ సెక్రెటరీ వరకు వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు ప్రణాళిక (యాక్షన్ ప్లాన్) లో భాగంగా ఈరోజు జిల్లాలోని అన్ని మండల ప్రత్యేక అధికారులకు వారికి కేటాయించిన కేంద్రాలలో మండల స్థాయిలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, తహసిల్దార్, వైద్య అధికారి, ఎంపీఓ, లతో పంచాయతీరాజ్, రెవెన్యూ, హెల్త్, సంబంధిత సిబ్బంది తో కలిసి యాక్షన్ ప్లాన్ పై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామస్థాయిలో ప్రజలకు వర్షాకాలం నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కేటాయించుకున్న లక్ష్యాల ప్రకారం యాక్షన్ ప్లాన్ ద్వారా ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా గ్రామాలలో ప్రతిరోజు ఇంటింటి పరిశుభ్రత సానిటేషన్, బ్లీచింగ్ పౌడర్, సైడ్ డ్రైన్స్ ఆయిల్ బాల్స్, తడి చెత్త పొడి చెత్త సేకరణ, పిచ్చిమొక్కల తొలగింపు, ప్రతి మంగళ, శుక్రవారం పరిశుభ్రత రోజు ద్వారా ఇంట్లో ఉన్న పాత వస్తువుల ద్వారా వచ్చే అనారోగ్య సమస్యల గురించి అవగాహన కల్పించి నివారణకు చర్యలకు సిద్ధమైందనీ, వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృశ్య సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ తదితర వ్యాధులు ప్రబలకుండా క్షేత్రస్థాయిలో ఆరోగ్య కార్యకర్తలు ఏఎన్ఎం, ఆశల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం కోసం ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సూచిస్తూ వ్యక్తిగత శుభ్రత పాటించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా అంగన్వాడి కేంద్రాలలో గర్భిణీలకు, బాలింతలకు, చిన్న పిల్లలకు, బలవర్ధకమైన పౌష్టిక ఆహారం పాలకూర పప్పు, కోడిగుడ్లు, 200%ఎశ్రీ% మిల్క్, బాలామృతం, మెనూ ప్రకారం ఆరోగ్యలక్ష్మి ద్వారా అందించడం జరుగుతుందనీ, జిల్లాలోని అన్ని వసతి గృహాలలో పిల్లలకు మంచి ఆహారం అందించుటకు సంబంధిత శాఖలు ప్రత్యేక అధికారులు ప్రతిరోజు హాస్టలను తనిఖీ చేయాలని, విద్య శాఖ ద్వారా పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించడం వారికి కావలసిన ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధనలు అందుటకు యాక్షన్ ప్లాన్ ప్రకారం చర్యలు తీసుకుంటున్నారని, జిల్లాలో ఈరోజు నుండి ప్రారంభమైన యాక్షన్ ప్లాన్ ప్రకారం అధికారులు ఉదయం మధ్యాహ్నం కోఆర్డినేషన్ మీటింగ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని క్షేత్రస్థాయిలో ప్రజలకు పూర్తి అవగాహన కల్పించి జిల్లాను వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు ముందస్తు యాక్షన్ ప్లాన్ను రూపొందించామని ఇందులో జిల్లా యంత్రాంగం కలెక్టర్ స్థాయి నుండి పంచాయతీ సెక్రటరీ వరకు భాగస్వాములు ఐ యాక్షన్ ప్లాన్ అమలుపరచడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.







## శివ పంచాక్షరి కోటి జప యజ్ఞ మహోత్సవం సంపూర్ణం

- ముగింపు సందర్భంగా స్వామివారి పల్లకి సేవ..
- వీర సేవా సమాజం చౌకీమట్టం

**ఫోకస్ న్యూస్ ప్రతినిధి, (స్టేట్ కోఆర్డినేటర్)-జూలై 22:**

సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణం చౌకీమఠం లో జూలై 13నుండి గురుపౌర్ణమి జూలై 21వరకు కాశిజ్ఞానసింహాసనాదీశ్వర జగద్గురువులు డాక్టర్ చంద్రశేఖర శివాచార్య మహాస్వామి సాన్నిధ్యమున నిర్వహించబడుతున్న అత్యంత అద్భుతమైన అజరామమైన శివ పంచాక్షరి కోటి జప యజ్ఞ మహోత్సవము మరియు సామూహిక ఇష్ట లింగా అర్చన గురు పౌర్ణమి నాడు సమాప్తి జరిగిందని అధ్యక్షులు చీల మల్లన్న అన్నారు. ఆదివారం రాత్రి పౌర్ణమి పురస్కరించుకొని జగద్గురువుల వారిని అత్యంత భక్తి పారవశ్యముతో ఇష్ట లింగార్చన గురువు పాదపూజ విశేషమైనటువంటి పుష్పమాలికలతో బిల్వపత్రాలతో స్వామివారిని సేవించినట్లు ప్రధాన కార్యదర్శి పిల్లోడి విశ్వనాథం అన్నారు. రాత్రి 8 గంటలకు రథంలో జగద్గురుల వారిని చౌకీ మఠం నుండి సదాశివపేట పురవీధుల గుండా మేళ తాళాలతో వీర మహేశ్వర పురంతులతో ఖడ్గాలతో వైభవంగా ఊరేగింపు నిర్వహించినట్టు నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బోడగామా శ్రీశైలం, కోశాధికారి పలుమామిడి వీరేశం, ఉపాధ్యక్షులు గంతల బస్వరాజ్, కొవ్వూరి విజయ్ కుమార్, మరియు అర్చక పురహితులు పాల్గొన్నారు.

## డాక్యుమెంట్స్ లేని వెహికల్ సీజ్ చేస్తాం

**ఫోకస్ న్యూస్. పాతినిధి :జులై 22.**



శివాజీ చౌరస్తా లో వెహికల్ చెకింగ్ చేస్తుండగా పత్రాలు లేని 4 వెహికల్స్ ను సీజ్ చేయడం జరిగింది. వాహనదారులు వాహనం నడిపేటప్పుడు %=జ%, లైసెన్సు, ఇన్సూరెన్స్, హెల్మెట్ కచ్చితంగా కలిగి ఉండాలి లేదా ఫోన్ లో అయినా చూపియాలి, ఇంటి దగ్గర ఉన్నవి అని చెప్పితే నడవదు తప్పకుండా పత్రాలు చూపించాలి, లేకుంటే అట్టి వాహనాలను సీజ్ చేయడం జరుగుతుంది.

## తెలంగాణ సాయుధ రైతన్న పోరాటాన్ని రగిలించిన మహాకవి దాశరథి

– మేడ్చల్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నిర్మలారెడ్డి

**నేటి ఫోకస్ న్యూస్, మేడిపల్లి:**



దాశరథి కృష్ణమాచార్య జయంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించిన మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల నిర్మలారెడ్డి ఈ సందర్భంగా నిర్మలారెడ్డి మాట్లాడుతూ నా తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ తన కలం ద్వారా తెలంగాణ ప్రజల కన్నీళ్లను అగ్నిధారగా మలిచి నిజాం పాలన మీదికి ఎక్కిపెట్టిన మహాకవి దాశరథి కృష్ణమాచార్యులని అమె అన్నారు తన సాహిత్యం ద్వారా పద్యాన్ని పదునైన ఆయుధంగా చేసుకుని తెలంగాణ విముక్తి కోసం ఉద్యమించిన మహాకవి దశరథి అని కొనియాడారు.



# ఆగస్టులో ముగ్గురు హీరోల సందడి





**వచ్చే ఆగస్టు 15వ తేదీ వస్తోంది** అంటే సినిమా ప్రియులకి మంచి శుభవార్త. ఆరోజు ముగ్గురు కథానాయకులు తమ సినిమాలతో పోటీ పడుతున్నారు. అందులో ఇద్దరు సీనియర్ నటులు కాగా, ఒకరు యువ నటుడు వున్నారు. రామ్ పోతినేని, పూరి జగన్ కాంబినేషన్‌లో వస్తున్న 'డబుల్ ఇస్మార్ట్' ఆగస్టు 15న విడుదలవుతోంది. ఈ సినిమా ఇంతకు ముందు వీరిద్దరి కాంబినేషన్‌లో విజయవంతంగా వచ్చిన 'ఇస్మార్ట్ శంకర్'కి సీక్వెల్‌గా వస్తోంది. కావ్య థాపర్ కథానాయికగా నటిస్తుండగా, బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ విలన్‌గా నటిస్తున్నారు. పూరి జగన్, ఛార్మి ఈ సినిమాకి నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. పూరి జగన్ ఇంతకు ముందు విజయ్ దేవరకొండతో తీసిన 'లైగర్' బాక్స్ ఆఫీస్ దగ్గర ఒక డిజాస్టర్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. అందుకనే ఈ సినిమాపై ఎక్కువ ఆశలు పెట్టుకున్నారు. ఇక రెండో సినిమా రవి తేజ, దర్శకుడు హరీష్ శంకర్ ల కాంబినేషన్ లో వస్తున్న 'మిస్టర్ బచ్చన్'. ఇది హిందీ సినిమా 'రైడ్' కి రీమేక్ గా వస్తోంది. రాజ్ కుమార్ గుప్త దర్శకత్వం వహించిన ఈ సినిమాలో అజయ్ దేవగన్ కథానాయకుడు, ఇలియానా కథానాయికగా నటించింది. ఇన్కమ్ టాక్స్ రైడ్ నేపథ్యంలో వచ్చిన ఈ సినిమాని దర్శకుడు హరీష్ శంకర్ 'మిస్టర్ బచ్చన్' పేరుతో రీమేక్ చేశారు. సౌరబ్ శుక్ల నటించిన పాత్ర తెలుగులో జగపతి బాబు పోషిస్తున్నారని అంటున్నారు. భాగ్యశ్రీ బోర్సే కథానాయకురాలు. ఈ సినిమా ఆగస్టు 15న విడుదలవుతుందని అధికారికంగా ప్రకటించారు. రవి తేజ ముందు సినిమాలు 'ఈగల్', 'టైగర్ నాగేశ్వర రావు' సినిమాలు బాక్స్ ఆఫీస్ ముందు బోల్తా పడ్డాయి. ఇప్పుడు ఈ 'మిస్టర్ బచ్చన్' బాక్స్ ఆఫీస్ ముందు ఎలా ఉంటుందో చూడాలి.

# అమీర్‌తో విడిపోయాక బాగానే ఉన్నా..

## – దర్శకురాలు కిరణ్ రావు వెల్లడి



**ఆమిర్‌ఖాన్‌తో వైవాహిక జీవితానికి స్వస్తి పలకడంపై** ఆయన మాజీ సతీమణి, దర్శకురాలు కిరణ్‌రావు స్పందించారు. విడాకుల తర్వాత తాను కుంగిపోలేదని, సంతోషంగా ఉన్నానని చెప్పారు. ఇరు కుటుంబాలు తనకు అండగా ఉన్నాయని చెప్పారు. సంబంధాలు ఎప్పటికప్పుడు పునర్నిర్వచించబడాలని నేను భావిస్తున్నా. ఎందుకంటే, మనం పెరిగేకొద్దీ మనుషులుగా మారతాం. సుమారు 16 ఏళ్ల వైవాహిక బంధానికి స్వస్తి పలకాలని నిర్ణయించుకున్న ప్పుడు ఎమోషనల్, మానసికంగా దానిని తట్టుకోవడానికి కాస్త సమయం పట్టింది. విడాకుల తర్వాత సంతోషంగా ఉంటాననుకున్నా. అదే జరిగింది. ఆమిర్ నా జీవితంలోకి రావడానికి ముందు చాలా ఏళ్లు సింగిల్‌గానే ఉన్నా. నా స్వతం త్రతను ఎంజాయ్ చేశా. కాకపోతే అప్పట్లో కొన్నిసార్లు ఒంటరిగా ఫీలయ్యా. కానీ, ఇప్పుడు అలా కాదు. నా కొడుకు ఆజాద్ ఉండ టంతో ఒంటరితనం నా దరి చేరదు. ఇరు కుటుంబాల నుంచి నాకు సపోర్ట్ ఉంది. ఆమిర్‌తో ఇప్పటికీ నాకు మంచి అనుబంధం ఉంది' అని చెప్పారు.ఆమిర్ నటించిన 'లగాన్'కు కిరణ్‌రావు అసిస్టెంట్ డైరెక్టర్‌గా వర్క్ చేశారు.

# సోషల్ మీడియాలో విమర్శలు పట్టించుకోవాల్సిన పనిలేదు

## - జాన్వీకపూర్ (బాలీవుడ్ నటి)

**ఇటీవల అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరిన జాన్వీకపూర్** కోలుకుని ఇంటికి చేరుకుని.. రెండ్రోజుల్లోనే మళ్లీ యాక్టివ్ అయ్యాక వరుస ప్రమోషన్లో పాల్గొంటున్నారు. తన తదుపరి చిత్రం 'ఉలర్ఝ్' చిత్రం విడుదల నేపథ్యంలో ఆమె వరుస ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. ఆదివారం ఇచ్చిన ఇంటర్వ్యూలో సోషల్‌మీడియా ట్రోల్స్‌ను ఉద్దేశించి మాట్లాడారు. ఆన్‌లైన్ వేదికగా స్టార్‌కిడ్స్ ఎదుర్కొంటున్న విమర్శలపై ఆమె ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'సోషల్ మీడియాలో వచ్చే విమర్శలను సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం లేదు. అసలు వాటిని పట్టించుకోవడం కూడా వృథా. ఎందుకంటే, సోషల్‌మీడియా కల్చర్ అది. నువ్వు పబ్లిక్ ఫిగర్ అయినా, కాకపోయినా ఇలాంటివి నిరంతరం జరుగుతూనే ఉంటాయి. కాబట్టి ఆ కామెంట్స్‌కు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం లేదు. ఒక విషయంలో ఈరోజు పొగిడినవాళ్లే అదే విషయంపై రేపు తిడతారు. ముక్కూ, మొఖం తెలియని వాళ్లు ఏదో అన్నారని ఇంట్లో కూర్చొని ఏడవడం దేనికి?. మనకు మనమే ప్రాధాన్యం ఇచ్చుకోవాలి' అని అన్నారు. అనంతరం అనంత్ అంబానీ సతీమణి రాధిక మర్చంట్ కోసం పార్టీ ఇవ్వడంపైజాన్వీ మాట్లాడారు. 'రాధిక నాకు మంచి ఫ్రెండ్. తను మాతో చాలా సరదాగా ఉంటుంది. మమ్మల్ని జాగ్రత్తగా చూసుకుంటుంది. అందుకే, వివాహానికి ముందు ఆమె కోసం ప్రత్యేకంగా ఒక పార్టీ ఏర్పాటుచేయాలని ఫ్రెండ్స్ అందరం అనుకున్నాం. అందులో భాగంగా గ్రాండ్ పార్టీ ఇచ్చాం. తను చాలా సంతోషించింది' అని చెప్పారు. 'ఉలర్ఝ్' విషయానికి వస్తే.. జాతీయ అవార్డు గ్రహీత సుధాంశు సరియా తెరకెక్కించారు. జంగ్లీ పిక్చర్స్ సంస్థ నిర్మించింది. జాన్వీ ఇందులో ఇండియన్ ఫారిన్ సర్వీస్ అధికారిణిగా కనిపించనుంది. ఈ పొలిటికల్ థ్రిల్లర్‌లో గుల్షన్ దేవయ్య, రాజేశ్ థైలాంగ్ ముఖ్య పాత్రలు పోషించారు.



# ఆసక్తి రేకెత్తిస్తున్న మోడ్రన్ మాస్టర్స్..

## రాజమౌళి లెజెండ్ అంటూ ప్రముఖుల కామెంట్స్

**టాలీవుడ్ అగ్ర దర్శకుడు రాజమౌళిపై** ఓటీటీ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్ 'మోడ్రన్ మాస్టర్స్' పేరుతో డాక్యుమెంటరీ రూపొందించింది. ఇందులో ఆయన సినీ ప్రయాణాన్ని చూపించను న్నారు. ఆగస్టు 2 నుంచి నెట్‌ఫ్లిక్స్ వేదికగా ఇది స్ట్రీమింగ్ కానుంది. తాజాగా దీనికి సంబంధించిన ట్రైలర్‌ను విడుదల చేయగా అది అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. అందులో టాలీవుడ్, బాలీవుడ్, హాలీవుడ్ సినీ ప్రముఖులు రాజమౌళిపై వారి అభిప్రాయాలను పంచుకున్నారు. ఎన్టీఆర్, రామ్ చరణ్, ప్రభాస్‌లతోపాటు హాలీవుడ్ దర్శకుడు జేమ్స్ కామెరూన్, బాలీవుడ్ దర్శకనిర్మాత కరణ్ జోహర్‌లు కూడా వారి అభిప్రాయాన్ని తెలియ జేశారు. ఇలాంటి దర్శకుడిని నేను ఇప్పటివరకు చూడలేదు. సినిమాలంటే ఆయనకు పిచ్చి ప్రేమ అని ప్రభాస్ తన అబిప్రయాం పంచుకున్నారు. ఆయన సినిమాల్లో నన్ను నేను చూసుకొని ఎంతో ఆశ్చర్యపోతానని నటుడు రామ్‌చరణ్ ప్రకటించా రు. ఇప్పటివరకు ఎవరూ చూపించని కథలను ప్రపంచానికి చెప్పడం కోసమే రాజమౌళి జన్మించా రని మరో నటుడు ఎన్టీఆర్ అన్నారు. ఈ ఇద్దరు కూడ ఆరాజమౌళి ట్రిపుల్ ఆర్‌లో మంచి నటనను చాటారు. రాజమౌళికి సాధ్యం కానిది ఏదీ లేదు. ఎవరితోనైనా పని చేయగలరు. ఆయనంటే నాకెం తో గౌరవం అంటూ ఆంగ్ల చిత్రాల దర్శకుడు జేమ్స్ కామెరూన్ వ్యాఖ్యానించారు. రాజమౌళితో పని చేసిన వారందరూ ఆయన్ని పని రాక్షసుడని పిలుస్తుంటారని ఆయన భార్య, ప్రముఖ క్యాస్టూమ్స డిజైనర్ రమా రాజమౌళి అభిప్రాయపడ్డారు. దర్శకుడు రాజమౌళి ఓ లెజెండ్ అని హిందీ దర్శక సమర్పకుడు కరణ్ జోహార్ అన్నారు.




